నవతెలంగాణ
మహబూబ్‌నగర్
గురువారం | జనవరి 11, 2024 | www.navatelangana.com

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు : తహసీల్దార్

నవతెలంగాణ-మహమ్మదాబాద్

మండలంలోని మహమ్మదాబాద్ సాకిరేవు దగ్గర రెండు,అన్నారెడ్డిపల్లి వాగు రెండు మొత్తం నాలుగు ఫిల్టర్ ఇసుక కేంద్రాలను బుధవారం రెవెన్యూ సిబ్బంది జెసీబీ సహాయంతో ధ్వంసం చేశారు.అక్రమంగా ఇసుకను ఫిల్టర్ చేసిన, ఇసుక రవాణా చేసిన వ్యక్తిలపై ,చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ యేసయ్య అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- రాజాపూర్

పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్ 2024 క్యాలెండరు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి బుధవారం పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు . పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని ఆయన ఉపాధ్యాయులను సూచించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్. మండల సీనియర్ నాయకులు గుమ్మల్ల వెంకటేశ్వర రెడ్డి ,నందవరం, హరి సింగ్ నాయక్ ,పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్రీడారంగంలో యువకులు రాణించాలి

- గిరిజన సంఘం మండల యువ నాయకులు నాను నాయక్



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రతి క్రీడరంగంలో గిరిజన యువకులు చదువుతోపాటు అన్ని క్రీడారంగాలలో ముందుండాలని గిరిజన సంఘం మండల యువ నాయకులు నాను నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఈదులబ్బాయి తాండాలో గిరిజన యువకులకు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గిరిజన తండాలలో యువకులు క్రీడా పోటీలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.క్రీడా పోటీల ద్వారా తాండాలలో స్నేహభావాలు పెరుగుతాయన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదపడతాయని తెలిపారు. ప్రతి గిరిజన యువకుడు , గిరిజన తండాలలో యువకుల నైపుణ్యతను వెలికితీయడం కోసమే క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ క్రికెట్ పోటీలు గెలుపు ఓటమిలో సమానంగా తీసుకోవాలని తాండాలలో విజయం సాధించి మండలం జిల్లా స్థాయిలో క్రీడారంగంలో రాణించాలని కోరారు. అనంతరం 80 మంది యువకులకు క్రీడ టీషర్టను అందజేశారు. కార్యక్రమంలో రవి నాయక్, చందు నాయక్, శ్రీను నాయక్, తిరుపతి నాయక్,రవి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ కార్యదర్శికి శుభాకాంక్షలు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ కార్యదర్శ డాక్టర్ శరత్ ఐఏఎస్ ను కలిసిన సనాతన బాలస్వామి తెలిపారు. బుధవారం మాసబ్ ట్యాంక్ లోని డిఎస్ఎస్ భవన్ లో హెచ్‌డబ్ల్యూ ఓ సంఘం తరపున తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ శరత్ ఐఏఎస్ ను హెచ్‌డబ్ల్యూ ల సంఘ రాష్ట్ర నాయకుడు సనాతన బాలస్వామి అధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తో పాటు సంక్రాంతి శుభాకాంక్షలు కూడా తెలిపారు.ఇందులో తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ నరసింహారెడ్డి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి లకు రాష్ట్ర నలు మూలల నుంచి హెచ్ డబ్ల్యూ ఓ లు వచ్చి అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రఘుమారెడ్డి, అమిత్, తిరుపతి, గోపాల్, సదానందం, గోపాల్ రెడ్డి , మాధురి, వేరోనికా, రెబెకా,శ్రీవేణి, యశోద,ప్రతిమ పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామంలో కాటేపాగ రవి ప్రకాష్(55) అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, యాదగిరి, ప్రశాంత్ రెడ్డి, మల్లేష్ నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డికి అభినందనలు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రవేట్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన విజేత వెంకట్రెడ్డిని ప్రైవేట్ జూనియర్ కళాశాల యజమానులు అభినందించారు. బుధవారం వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఆయనను కలిసి రిషి జూనియర్ కళాశాల యజమాని వెంకటయ్య చైతన్య జూనియర్ కళాశాల యజమాని రమేష్ గౌడ్ తదితరులు కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం దృష్టికి ప్రైవేట్ జూనియర్ కళాశాల సమస్యలు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని తెలిపారు.

కార్యకర్తలతో ఎమ్మెల్యే ముఖాముఖి

నవతెలంగాణ -బాలానగర్

జడ్చర్ల నియోజకవర్గం ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి చిట్ చాట్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కుచ్చర్కల్ గ్రామ ంలో కార్యకర్తలతో ముచ్చ టించి న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రాజాపూర్ మండలంలోని కుచ్చర్కల్ గ్రామంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కార్యకర్తలతో చిట్ చాట్ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా గ్రామ కార్య కర్తలతో మమేకమై వారితో గ్రామ సమస్యల గురించి ముచ్చటి ంచారు...



చిట్ చాట్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు...ఈ చిట్ చాట్ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలతోపాటు వివిధ గ్రామాల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాభూమికి బరోసా ఏదీ

- ధరణిని తీసేస్తేనే హక్కులు
- అసైన్‌మెంట్ కమిటి వేసే అవకాశం
- భూ లోగుట్టును బయట పెట్టే అవకాశం
- ప్రభుత్వ భూములకు పరిష్కారం ...

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం వేసిన సబ్‌కమిటీతో బాధితులకు న్యాయం జరుగుతుందన్న ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. 2020లో తీసుకొచ్చిన ఈ విధానం వల్ల ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలు, దళితులు, బీసీలే అధికంగా నష్టపోయారు. ఈ విధానం వచ్చిన తర్వాత కలెక్టర్‌లు, ఆర్డీఓ, ఎంఆర్‌లుకు ఏ అధికారం లేకుండా పోయింది. ముఖ్యంగా చిన్న సమస్యలకు సైతం కోర్టుల దాక వెల్లి ఏళ్లతరబడి ఎదురుచూడాల్సిన స్థితి గలిగింది. 2020లో కంప్యూటరీకరణ జరిగిన తర్వాత ఎంతో మంది నిజమైన పట్టాదారులకు అన్యాయం జరిగిందని బాధితులు ఆరోపిస్తున్నారు.ఉమ్మడి జిల్లాలో 27 లక్షల ఎకరాల సాగు భూమి ఉంది.ధరణి వచ్చిన తర్వాత నాలుగు లక్షల 20 వేల ఎకరాలకు పైగా ఆన్‌లైన్ కాలేదు. దీంతో పంట రుణాలు, రైతు బందు అందడం లేదు. ముఖ్యంగా భూమిని అమ్మాలన్నా... కొనుగోలు చేయాలన్నా పేర లేకపోవడంతో ఎవరూ... ముందుకు రావడం లేదు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 1.15 లక్షల ఎకరాలు, నారాయణపేటలో 85 వేలు, మహబూబ్‌నగర్‌లో 90 వేలు, గద్వాలలో 50 వేలు వనపర్తిలో 80 వేలు ధరణికి ఎక్కలేదు. మొత్తం రైతులు 2 లక్షల మంది బాధితులున్నారు. ధరణి మారిస్తే.. వీరికి న్యాయం జరుగుతుందని రైతులు తెలిపారు.

సమస్యలు జఠిలం

ఉమ్మడి జిల్లాలో ధరణి వల్ల అనేక సమస్యలను రైతులు ఎదురుకుంటున్నారు. పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్‌లో బాలయ్య, పర్వతాలు ఇద్దరు అన్నదమ్ములున్నారు. వీరికి నాలుగు ఎకరాల 20 గంటల భూమి ఉన్నది. అన్న పర్వతాలు ఐదు ఏళ్ల క్రితం తమ్ముడు బాలయ్యకు అమ్మాడు. ధరణిలో కాగితాలు మొత్తం తీసుకొని ఆన్‌లైన్ చేయలేదు. అదేవిధంగా తాడూరు మండలం గుట్టలపల్లి గ్రామ రైతు రాములుకు 20 ఎకరాల భూమి ధరణికి ఎక్కలేదు. ఇక పేరు పొరపాటుగా వచ్చినా, సర్వే నెంబరు రాలేదు. ముఖ్యంగా ప్రభుత్వ భూములను పూర్తిగా ప్రభత్వపరం చేయడమేగా... పేదల భూముల్లో నిర్మాణాలు చేయడం సరికాదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



వందల ఏళ్లనుండి సాగు చేసుకుంటున్న మాభూమికి బరోసా లేకుండా పోయింది. ధరణికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న వారినోట్లో మట్టి కోట్టారు. మాతాతల తండ్రుల నుంచి అనుభవిస్తున్న భూములు ధరణి వల్ల మాకు గాకుండా పోయాయి. బీఆర్ఎస్ పాలనలో పోయిన భూములను తిరిగి తెప్పిస్తామన్న కాంగ్రెస్ మాటలను ప్రజలు విశ్వసించారు. ధరణికి ప్రత్యమ్నాయ విధానం తేవడమో లేక సవరణలు చేస్తే.. మాకు భూములపై హక్కులు వస్తాయని పలువురు తెలిపారు.

మార్పులు వస్తేనే జఠిల సమస్యలకు పరిష్కారం

ధరణి స్థానంలో భూమాత వస్తే... నిజమైన రైతులకు పట్టాలు వస్తాయని కలలు కన్నారు. ముఖ్యంగా ధరణి వల్ల భూస్వాములకు మేలు జరిగింది. భూమాత వస్తే.. నిరు పేద చిన్న రైతులకు ప్రభుత్వ భూములు సాగు చేసుకునే వారికి న్యాయం జరుగుతుంది.ఐదు మందికి తెలంగాణ ప్రభుత్వం వేసిన కమిటీ పారదర్శక నివేదిక ఇవ్వడం ద్వారా న్యాయం జరుగుతుంది.

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగర్‌కర్నూల్ జిల్లా

కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మెల్సీ కవిత అవివేక అనుచిత ఆరోపణలు

- పీసీసి కార్యదర్శి వినోద్ కుమార్
- ఆగింది అభివృద్ధి కాదు శ్రీనివాస్ గౌడ్ అరాచకం
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ పి వెంకటేష్
- ఆత్మగౌరవం కోసమే అవిశ్వాస తీర్మానం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఎస్ఆర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నియోజకవర్గ శాసనసభ ఎన్నికల ఓటమిపై కాంగ్రెస్ గెలుపును జీర్ణించుకోలేక ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అవివేక అనుచిత ఆరోపణలు చేశారని కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎన్ .పి పి వెంకటేష్, ఎం సురేందర్ రెడ్డి తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ నియోజకవర్గంలో శ్రీనివాస్ గౌడ్ ఎంతో అభివృద్ధి చేసిన కాంగ్రెస్ పార్టీ మాయమాటలకు ప్రజలు మోసపోయారని కవిత మాటలు చూస్తే ఆమె అవివేక, అనుచిత ఆరోపణలుగా ఆయన ఖండించారు. గత పది సంవత్సరాలలో ఈ నియోజకవర్గంలో ఆయన ఆయన తమ్ముడు చేసిన అవినీతి, భూకబ్జాలు, దౌర్జన్యాలనుండి ప్రజలు విముక్తి అయి కాంగ్రెస్ పార్టీకి గెలిపించాలని వారు తెలిపారు. ఓటమిపాలైన శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏమాత్రం మార్పు రాలేదన్నారు. మాజీ మంత్రి ఏదైనా మెరిటేషన్



సెంటర్లో చేరితే మంచి ఉంటదని ఆయన చూసిన చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎన్ పి వెంకటేష్ మాట్లాడుతూ మాజీ మంత్రి మాట్లాడుతూ 35 రోజుల లోని అభివృద్ధి అయిందంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి ఆగలేదని శ్రీనివాస్ గౌడ్ అరాచక అవినీతి భూకబ్జాల పాలన ఆగిపోయిందని తెలిపారు. ఇప్పటికైనా తన ఓటమికి కారణమేందో ఆయన విశ్లేషించుకుంటే భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి, రాముడు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కేసులపై పకడ్బందీ గా విచారణ చేపట్టాలి :ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో ప్రతి కేసులో పారదర్శకంగా పకడ్బందీగా విచారణ జరిపి కేసులలో నిందితులకు పడే శిక్ష శాతాన్ని పెంచాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారి నేర సమీక్ష నిర్వహించారు. ముందుగా 2022 బ్యాచ్ కి చెందిన నూతన ప్రోబేషనరి చిత్తరంజన్ ను జిల్లా తరపున స్వాగతం చెప్పి, అధికారులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల పూర్తి అయినందున పోలీస్ అధికారులు వ్యవస్థీకృత నేరాల పై దృష్టి పెట్టాలని , నమోదు అయిన ప్రతి కేసులో పారదర్శకమైన లోతైన విచారణ చేపట్టాలని అన్నారు . పోలీస్ స్టేషన్ ల వారిగా గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో లో ఉండడానికి గల



కారణాలను పరిశీలించి కేసులను చేదించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలను, నమోదు అయిన పోక్సో కేసు వివరాలను పరిశీలించి ఆయా కేసులలో శిక్షల శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాంటేస్టెడ్ కేసులు కోర్టు ట్రయల్స్ నడిచే సమయంలో సాక్షులను పకడ్బందీ గా బ్రీఫ్ చేస్తు ఎప్పటికప్పుడు కేసులకు సంభందించిన విషయాలను బాధితులకు అప్డేట్ చేస్తూ కేసుల లో నిందితులకు పడే శిక్షల శాతాన్ని మరింత పెంచాలని సూచించారు. అలాగే మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాలు అయిన పోక్సో కేసులలో కుడా నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలని సూచించారు. దొంగతనాల కేసులను చేదించడం లో పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందుకు తగిన ప్రణాళిక రచించి ముందుకెళ్లాలని ఆదేశించారు. దొంగతనాల కేసులలో నిందితులను లోతుగా విచారించాలని , వీలైనంత త్వరగా అయా కేసులను చేదించాలని ఆదేశించారు. %ఖీూ% రిపోర్ట్స్, అరెస్ట్ లు పెండింగ్ లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రజా వాణి లో వచ్చిన పిర్యాదులు పై వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రోభేషనరి చిత్తరంజాన్, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్పీల మహేష్, రమణ రెడ్డి, కిరణ్, సైబర్ క్రైమ్ సుదర్శన్ రెడ్డి, రుక్మిణి, రామ్ రెడ్డి, ఇన్స్పెక్టర్స్, లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అంబులెన్స్ కార్మికులకు సమగ్ర సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : ఏఐటీయూసీ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

చావు బతుకుల మధ్య ఊగిసలాడే అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలకు ఊపిరై నిలుస్తున్న అంబులెన్స్ డ్రైవర్లకు హెల్పర్లకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర సంక్షేమ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు.బుధవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లు కార్మికులు ఏఐటీయూసీ చేరారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ రవాణా రంగంలోనే అత్యంత ప్రమాదకరమైన అంబులెన్స్ సర్వీస్ రంగంలో డ్రైవర్లు హెల్పర్లు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి ఉపాధి లేక నిరుద్యోగులు స్వయం ఉపాధి కోసం అప్పులు చేసి అంబులెన్సులు తెచ్చుకున్న పెరిగిపోతున్న పెట్రోల్ డీజిల్ ధరలతో



కాకావికలం అవుతూ రవాణా కిరాయిలు పెంచలేక నెలవారి ఈఎంఐ లు కూడా కట్టలేక ఫైనాన్స్ కంపెనీల ఆగడాలకు అనేకమంది బాధితులగా మారారని అన్నారు. కరోనా లాంటి ఆపత్కాల సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి ఆరోగ్య రవాణా రంగంలో అంబులెన్స్ కార్మికులు చేసిన సేవలు సమాజం ఎప్పటికీ మరిచిపోలేదని అన్నారు. ప్రభుత్వం అంబులెన్స్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపి ఆదుకోవాలని, ఆటో కార్మికుల మాదిగ అంబులెన్స్ కార్మికులకు కూడా ప్రభుత్వ సాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జిజిహెచ్ ప్రయివేటు అంబులెన్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ప్రైవేట్ అంబులెన్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) గౌరవ అధ్యక్షులుగా పి.సురేష్, అధ్యక్షులుగా ఎం.రామకృష్ణ ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ జబ్బర్ అలియాస్ దిలీప్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ యూసుఫ్ పాషా, ఉపాధ్యక్షులుగా సయ్యద్ శంషాద్, సహాయ కార్యదర్శిగా పి. బాల వెంకటయ్య కోశాధికారిగా యం.యాదగిరి లతో పాటు మరో 12 మందిని కార్యవర్గం,కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ డ్రైవర్లు హెల్పర్లు శ్రీను, జావేద్, జే.యం. బాబా, అర్జున్, నాగరాజు, ఆబేద్, గబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గ ఎన్నిక సమావేశం

నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో గురువారం ఉదయం 11 గంటలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య కార్యవర్గ ఎన్నిక సమావేశము నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు విజేత వెంకట్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గౌరీ సతీష్ రావడం జరుగుతుందని తెలిపారు.

నేడు సీఐటీయూ జిల్లా స్థాయి సమావేశం

నవతెలంగాణ - మహబూబ్ నగర్

సెంటర్ ఆఫ్ ఇండియన్ యూనియన్ జిల్లా కమిటీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం గురువారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరగనున్నదని జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి హాజరైతున్నారని, జిల్లాలోని సీఐటీయూ అనుబంధ రంగాల రాష్ట్ర,వ్యాప్త జిల్లా వ్యాప్త రంగాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, స్థానిక రిజిస్టర్డు సంఘాల అధ్యక్ష కార్యదర్శులు , సీఐటీయూ మండల కన్వీనర్లు జిల్లా కమిటీ సభ్యులు ఆఫీస్ బేరర్లు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. నెల రోజులుగా చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయడానికి ఈ సమావేశం జరగనున్నదని తెలిపారు.

అవిశ్వాస తీర్మానం పై డీకే అరుణ చర్చ

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

పాలమూరు మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానంపై బీజేపీ కౌన్సిలర్లతో జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ చర్చించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్లతో సమావేశమై పాలమూరు మున్సిపాలిటీ అవిశ్వాస తీర్మానం ఈనెల 27న ఉన్నట్టు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు ఇచ్చిన నోటీసుల పంపిన అంశంపై భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్లు నిర్వర్తించవలసిన విధివిధానాల పట్ల మార్గదర్శనం చేశారు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అచ్చుగట్ల అంజయ్య కౌన్సిలర్ రామాంజనేయులు, చిన్న వీరయ్య తోపాటు జిల్లా ఉపాధ్యక్షులు క్రిష్ణ నాయక్, కృష్ణవర్ధన్ రెడ్డి ,పి సత్యం లు ఉన్నారు.

పేద ప్రజల సంక్షేమమే 'కేంద్ర ప్రభుత్వ'

నవ తెలంగాణ- మిడ్జిల్

పేద ప్రజల కష్టాలను తెలుసుకొని పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా బుధవారం మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ జంగారెడ్డి అధ్యక్షత ఏర్పాటు సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయి లక్ష్మి ఎంఈఓ మంజుల దేవి, ఎంపీఓ అనురాధ, ఏపీఎం, ఏపీఎం పంచాయతీరాజ్ ఏఈ, మండల శాఖ అధికారులు, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, పల్లె తిరుపతి, రవిగౌడ్, నరేందర్, శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఉద్యోగుల సంఘం మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- హన్వాడ

మండల కేంద్రంలోని ఎంఈఓ ఆఫీస్ నందు గిరిజన ఉద్యోగుల సంఘం మండల కమిటీ ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ కిష్టయ్య నాయక్ జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దేవుజా నాయక్ హాజరయ్యారు మండల అధ్యక్షులుగా కే గోపాల్ నాయక్ ఉపాధ్యక్షులుగా ఆర్ జ్యోతి జయ కృష్ణ నాయక్ ప్రధాన కార్యదర్శిగా ఎం రాము నాయక్ కోశాధికారిగా రవి నాయక్ గౌరవ అధ్యక్షులుగా తహసీల్దార్ కిష్టా నాయక్ ముఖ్య సలహాదారులుగా కిష్ట నాయక్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్ , హనుమంతు నాయక్ గణేష్ నాయక్ బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- ఆల సహకారంతో మంజూరైనవి..అభివృద్ధి చేయండి
- రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- జెడ్పీ సమావేశంలో జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్



మదనాపురం : మదనాపురం మండలంలోని ఆయా గ్రామాలకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో మంజూరు చేసుకున్న బీటీ రోడ్లను, సబ్ స్టేషన్ల పనులను పూర్తి చేయించాలని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అధికారులను కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సమావేశానికి హాజరైన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు పట్ల అభినందనలు తెలుపుతూ ప్రసంగించారు. నెల్విడి తండావరకు, నర్సింగపురం,గోవిందహళ్లి గ్రామాలకు మంజూరు చేసుకున్న బీటీ రోడ్లను పూర్తి చేయాలని పంచాయితీరాజ్ ఈఈతో విన్నవించారు. అదేవిదంగా దంతనూర్ నుంచి పాలెంవైపుకు వెళ్లే దారిలోని బీటీని కూడా పట్టించుకోవాలన్నారు. కొన్నూర్ గ్రామంలోని సబ్ స్టేషన్ మైనర్ పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తే చుట్టూ పక్కల ప్రజలకు ఉపయోగకరంగ ఉంటుందన్నారు. అజ్జకొలుకు మంజూరు చేసుకున్న సబ్ స్టేషన్ పనులను ప్రారంభం అయ్యేట్లు చూడాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చే రైతు బందును విడుదల చేసి,రుణమాఫీని ప్రకటించాలని డిమాండ్ చేశారు.మదనాపురం మండల ఏర్పాటుకు కృషి చేసిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి వల్ల ఎన్నో నిధులను కేటాయించుకొని అభివృద్ధి చేసుకున్నామని, ప్రస్తుత పరిస్థితిలో అక్కడక్కడ మిగిలిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసి ప్రజల సంక్షేమానికి పాటు పడాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి,అధికారులకు సూచించారు.

తహసీల్దార్‌కు వినతి



ఆత్మకూరు : అమరచింత మున్సిపల్ కేంద్రంలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ మాట్లాడుతూ..అమరచింత మండలకేంద్రంతో పాటు మున్సిపాలిటీ అయినప్పటికీ ఆధార్ నమోదు కేంద్రం లేకపోవడంతో ఆత్మకూరు , సీసీ కుంట, వనపర్తి జిల్లా కేంద్రం లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి ఆధార్లో అప్డేట్‌కు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ప్రస్తుతం ప్రజా పాలన ముగిసిన నేపథ్యంలో చాలామంది ప్రజలు ఆధార్‌కార్డులలో ఇంకా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లానే ఉన్నదని. దీని స్థానంలో తెలంగాణ వనపర్తి జిల్లా అని చేర్పులు మార్పులు చేసుకొనుటకు ప్రజలు పెద్ద ఎత్తున రోజుల తరబడి నిరీక్షించి ప్రజలు తమ సొంత పనులను వదిలిపెట్టి ఆధార్ కేంద్రాల చుట్టూ నిరంతరం తిరిగే పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఇప్పటికైనా కలెక్టర్ ఈ డీ ఎం లు స్పందించి అమర చింతలో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొగ్గు రఘు, విష్ణు, సాగర్. ,ఆనందం, యుగంధర్ , సూ రి, రాకేష్, జానకి రాములు,ఇమ్మానుయేలు,బీ.రాజు,బాలకృష్ణలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



వీపనగండ్ల : మండలకేంద్రంలో ఎస్. రవీందర్‌రెడ్డి కాలుకు గాయమైంది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లిఅరుణ్ బుధవారం ఆయన్ని పరామర్శించారు. అలాగే గ్రామానికి చెందిన తెలుగు బాలయ్య, బీరయ్య కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, చిన్నంబావి మండల రైతుబంధు మాజీ అధ్యక్షులు తేజ రెడ్డి , కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, చిన్నంబాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు బసవరాజ్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నక్క విష్ణు, గోపి, కావలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పి టాటా ఏసీ ఆటో బోల్తా..



ఊట్కూర్ : మక్తల్ నుంచి నారాయణపేట వైపు వెళ్లే మెడిసిన్స్ తీసుకొని వెళ్తున్న టాటా ఏసీ ఆటో ఉట్కూర్ చెక్ పోస్ట్ (అయ్యప్ప స్వామి దేవాలయం) సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఉట్కూర్ కాంగ్రెస్ నాయకులు రవికుమార్ మల్లేపల్లి అశోక్ వివిధ గ్రామస్తులు స్పందించి జేసీబీతో బోల్తా పడిన వాహనాన్ని పైకి తీయించారు. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.

సంగినేనిపల్లిలో ..
మండలస్థాయి వాలీబాల్ పోటీలు

వీపనగండ్ల : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రగమోని, శేఖర్, పికిలి మోహన్ నాయుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంట్రీ ఫీజు రూ.500 ఉంటుందని 11వ తేదీన డ్రా తీయబడును.12 నుంచి 13వ తేదీ వరకు పోటీలను గ్రామం లోని జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతిగా రూ.10016, రెండో బహుమతిగా రూ.5016 నగదు అందజేయడం జరుగుతుందన్నారు ఆసక్తిగలక్రీడాకారులు, యువకులు సెల్. 959095988, 7997492820 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎల్‌ఓసీ అందజేత



వనపర్తి రూరల్ : ఘనపూర్ మండలం తెలుగు విదిక చెందిన రాముడు కు ఆస్పత్రి చికిత్స కోసం ఎమ్మెల్యే మెగా రెడ్డి చొరువతో సీఎం రిలీఫ్ ఫండ్ 1,50,000 ఎల్ఓసి మంజూరు చేయగా ఈ ఎల్ ఓ సి ని బుధవారం ఎమ్మెల్యే కార్యాలయ ంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కార్యాలయ బృందం కాంగ్రెస్ నాయకుడు రహీం చేతుల మీదుగా అందజేశారు బాధ్యత కుటుంబ సభ్యులు వారికి సహకరించిన ఘనపూర్ మండల నాయకులు సాయిచరణ్ రెడ్డి మహేష్కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

అద్దె భవనంలో ..
తహసీల్దార్ కార్యాలయం

- శిథిలావస్థలో..కార్యాలయ భవనం
- అవస్థలు పడుతున్న సిబ్బంది, ప్రజలు
- నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తిచేయాలని ప్రజల వేడుకోలు





వీపనగండ్ల : మండల తహసీల్దార్ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగిస్తుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయం 1995 సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ అద్దె భవనంలో కొనసాగుతుంది. తహసీల్దార్ కార్యాలయానికి సొంత భవనం నిర్మాణం చేపట్టకపోవడంతో అధికారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ప్రతినెల రూ.16,800ల అద్దె చెల్లించడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. భవనం కూడా శిథిలావస్థకు చేరడంతో, వర్షాకాలంలో వర్షం కురిసినపుడు కారడంతో గదిలో ఉన్న రికార్డులు తడిసిపోయే అవకాశం నెలకొంటుంది. స్థల సేకరణ గత కొన్నేళ్ల క్రిందట కార్యాలయ సమీపంలో ప్రభుత్వ భూమిని అప్పటి తహసీల్దార్ భవన నిర్మాణానికి ప్రహరీ నిర్మాణం చేసి హద్దులు ఏర్పాటు చేశారు. కార్యాలయంలో మౌలిక వసతులు , మూత్రశాలలు, మరుగుదొడ్లు, సమావేశాలు నిర్వహించేందుకు మీటింగ్ హాల్ లేక, సరిపడా గదులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. తహసీల్దార్ అద్దె భవనం గురించి, ప్రజా ప్రతినిధులు అప్పటి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే గత సంవత్సరం 27.5.23 రోజున ఎస్ డీ ఎఫ్ నిధుల నుంచి రూ. 175.00 లక్షల వ్యయంతో కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి శంకుస్థాపన చేసి శిలాఫలకం వేశారు. కానీ ఇప్పటివరకు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేకపోయారు. అద్దె భవనం ఇరుకు గదులలో కొనసాగుతుంది. అధికారులు మీటింగ్ పెట్టాలంటే ఆరు బయట పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇరుకు గదులలో విధులు నిర్వహిస్తూ, అధికారులు, లబ్ధిదారులు, ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. అయినా జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం 5 కుర్చీలు పెట్టె పరిస్థితి కూడా లేదు. ఉన్నతాధికారులు పాలకులు పట్టించుకుని నూతనంగా తహసీల్దార్ భవనం పనులు త్వరగా ప్రారంభించి నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఈ సందర్భంగా కోరుతున్నారు.

కొత్త భవనం నిర్మించాలి..



తహసీల్దార్ కార్యాలయం అద్దె భవనంలో అధికారులు విధులు నిర్వహించలేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి. ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలో నూతన భవనం నిర్మించాలి.

– సీ.హెచ్, వెంకటయ్య,
మాజీ ఉపసర్పంచ్, వీపనగండ్ల.

మంత్రి కృషి చేయాలి..



తాసిల్దార్ కార్యాలయానికి స్థలం సేకరించి నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్టర్‌తో పనులు ప్రారంభం చేసే విధంగా రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కృషి చేయాలి.

– మౌలాలి, సర్పంచ్ , సంగినేనిపల్లి

కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తా ..



మండలంలో తహసీల్దార్ భవనం ఇరుకు గదులతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నూతన తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తాం.

– వరలక్ష్మి, తహసీల్దార్.

దళితబంధు ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



వనపర్తి రూరల్ : దళిత బంధు ఇవ్వాలని బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గంధం పరంజ్యోతి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దళితులు ఆర్థికంగా ఎదగడం కోసం పది లక్షల రూపాయల రుణాన్ని ఇచ్చి తమకు నచ్చిన వ్యాపారాల్లో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఇచ్చారని ఇప్పుడు ఆ పథకాన్ని కొనసాగిస్తారా లేదా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పేరున 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని అన్నారు దానిని కొనసాగిస్తారా అన్న విషయాన్ని దళితులకు తెలియజేయాలని వారు కోరారు గతంలో వందమందికి దళితమందు టిఆర్ఎస్ హయాంలో ఇచ్చారని రెండో విడతగా 1200 మంది దరఖాస్తు చేసుకున్నారని వాటిపై తగు విధమైన చర్యలు తీసుకోవాలని గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి దళిత బంధు లేదా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అంబేద్కర్ అభ్యాసం పేరున 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని వారు కోరారు అనంతరం కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం దళిత సంఘాల ఐక్యవేదిక కోళ్ల వెంకటేష్ పెబ్బేరు వెంకట్ గంధం శరవంత పానుగంటి సురేష్ గంధం విజయ్ కుమార్ గొర్ల ప్రేమ్ ఎమ్ రాములు వడ్డేమాన్ రవి డి దానేలు శంకర్ అఖిలంధర్ కొమ్ములక్ష్మి ద్యార పోగు నాగరాజు మధు తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులకు పలకల పంపిణీ

ఊట్కూర్ : ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలును నాయకులు, అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊట్కూర్ లోని శ్రీరామ్ నగర్ వీధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పలకలు ,పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలు అజ్ఞానంలోకి నెట్టివేస్తాయి

- నాస్తిక సమాజం జిల్లా కార్యదర్శి భాస్కర్ • క్యాలెండర్ ఆవిష్కరణ



ఆత్మకూరు : మూఢనమ్మకాలు మనిషిని అజ్ఞానంలోకి నెట్టివేస్తాయని నాస్తిక సమాజం జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో నాస్తిక సమాజం నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షులు ఏ జాకబ్ వామపక్ష పార్టీలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా నాస్తిక సమాజం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..భారత దేశంలో మనిషి మూఢనమ్మకాలు దేవుడు అనే భావ నను వదిలివేయాలని సూచించారు. భౌతికంగా మనిషి దేవుడిపై ఆధా రపడడం సరికాదన్నారు. సైన్స్ ఇంత అభివృద్ధి చెందుతున్న కొందరు మను షులకు మూఢనమ్మకాలను ఆశ్రయించడం వల్లే సమాజంలో ఇంకా వెనక బాటు పాటు తనం, దోపిడీ , అణిచివేతకు గురవుతున్నారని ఆరోపిం చారు. మూఢనమ్మకాలు అనే ఆయుధంతో మనుషులను అజ్ఞానంలోకి నెట్టివేసి కొందరు మాత్రం పాలకులుగా చలామణి అవుతున్నారని ఆరోపి ంచారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ జీఎస్ గోపి, జిల్లా కార్యదర్శి విజయరాములు, సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా మండల కార్యదర్శి కే రాజన్న ,సీపీఐ జిల్లా కార్యదర్శి మోష మాట్లాడుతూ నాస్తిక సమాజం ప్రజల్లో మూఢనమ్మకాలను పారదోలేందుకు కృషి చేయడం అభినందనీయ మన్నారు. కమ్యూనిస్టులకు నాస్తిక సమాజమే పునాదిగా ఆవిర్భవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం, ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి రాజు , పట్టణ కార్యదర్శి సామేల్, సీపీఐ జిల్లా నాయకులు శ్యాంసుందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌శాఖలో కాంటాక్ట్ పోస్టులకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి

వనపర్తి రూరల్ : రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్స్ సేఫ్టీ వింగ్ పర్యవేక్షణలో నడిచే భరోసా సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్, చిల్డ్రన్‌ను జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్నదని ఈ పోస్టులకు అర్హత గల మహిళలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంటాక్ట్ బేసిక్ కింద వివిధ పోస్టుల్లో పనిచేయుటకు జిల్లాలో అర్హత గల మహిళలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, కాంటాక్ట్ బేసిక్ కింద ఒక సంవత్సరం పాటు ఈ పోస్టులను నియమించబడి అనంతరం సంవత్స రానికి ఒకసారి వారి నియామకాన్ని పొడిగించడం జరుగుతుందని తెలిపారు.1 లీగల్ సపోర్ట్ ఆఫీసర్కు క్వాలిఫికేషన్ ఎల్.ఎల్.బి ఎల్ఎల్ఎం రెండు సంవత్సరాల ఎక్స్పీరియన్స్ కలిగి ఉండాలని వయసు 20 సంవత్సరాల పై నుంచి 40 సంవత్సరాల లోపల ఉండాలని, రెండు సపోర్ట్ పర్సన్ పోస్టుకు పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసి సోషల్ వర్క్ లేదా చైల్డ్ డెవలప్మెంట్ లేదా సైకాలజీ లో పోస్ట్ గ్రాడ్యుయేట్ తో పాటు 12 నెలల వరకు ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, వయసు 25 సంవత్సరాల పై బడి35 ముప్పై సంవత్సరాలు లోపల ఉండవలెనని1 రిసిప్షన్ పోస్టుకు దిగిని అర్హతతో పాటు కంప్యూటర్ నాలెడ్జి కలిగి ఉండి పిఆర్పి ర్యాలీలో పరిజ్ఞానం కలిగి ఉండాలని కంప్యూటర్ నాలెడ్జ్ తో పాటు ఇఆర్పి ర్యాలీలు 24 నెలలు వర్క్ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, వయసు 25ఏళు నిండి 35 సంవత్సరాలు లోపు ఉండాలని, అర్హత కలిగిన మహిళలు బయోడేటా విద్యార్హత సర్టిఫికెట్ కాపీ తో కింద సూచించినలింకులో దరఖాస్తు చేసుకోవాలన్నారు.https://women safety wing. Telangana.gov.in/careersలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కందులు కొనుగోలు చేయాలి :అదనపు కలెక్టర్



జోగులాంబ గద్వాల : ధరల స్థిరీకరణ నిధి పథకం కింద రైతుల నుంచి మార్కెట్ ధరల ప్రకారం కందులు కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివా సులు జిల్లా కొనుగోలు కమిటీని ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అడిషనల్ కలెక్టర్ అధ్యక్షతన కందులు కొనుగోలుపై జిల్లాస్థాయి కొనుగోలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధరల స్థిరీకరణ నిధి పథకము (పిఎస్ఎఫ్ఎస్) క్రింద జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల దగ్గర మార్కెట్ ధరల అనుగు ణంగా రైతుల దగ్గర నుండి కందులు కోనుగోలు చేయాలని డీఎల్ పీసీని ఆదేశించారు. జిల్లాల్లో మొత్తం 22590 ఎకరాల్లో కందిసాగు చేయటం జరిగిందని అధికారులు అదనపు కలెక్టర్ కు తెలిపారు. ఎకరాకు 5 క్వింటాళ్ల చొప్పున గరిష్టంగా కొనడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం జిల్లాలో మొత్తం 10 కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కందుల సేకరణ జరగాలని అన్నారు.సమావేశంలో డీసీఓ ప్రసాద్, డీఎమ్ ఓ పుష్ప, డీఏఓ గోవింద్ నాయక్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ భాస్కర్ రెడ్డి, ఎస్ డబ్ల్యూసీ మేనేజర నాగ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
నాగర్‌కర్నూల్
గురువారం | జనవరి 11, 2024 | www.navatelangana.com

నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ మేళ

నవతెలంగాణ- కందనూలు

జిల్లా లోని నిరుద్యోగ యువతీయువకులకు తెలిచేయడం ఏమనగా జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం,నాగర్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో "న్యూ స్మార్ట్ ఫాస్ట్ సోల్యూశన్, మహబుబ్ నగర్ మరియు భారత్ ఫైనాన్సియల్ ఇంక్లుజాస్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్ " వారి ద్వార 150 ఉద్యోగ ఖాళీల భర్తీకి ఉద్యోగ మేళ శుక్రవారం ఉదయం 10.30 గంటల " నుండి నిర్వహించనున్నట్టు జూనియర్ ఉపాధి కల్పన అధికారి బి.రాఘవేందర్ సింగ్ అన్నారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఇందుకు గాను అర్హత ఆసక్తి గల ఇంటర్, ఐ.టి.ఐ మరియు డిగ్రీ ఆపైన చదివిన 18 నుండి 28 సంవత్సరాలలోపు నిరుద్యోగ అభ్యర్థులు అర్హులు.ఈ క్రింది ఫోన్ నంబర్ల ద్వార సంప్రదించ వచ్చును.9701200819.,9494757931,18 101124 సంప్రందించాలని కోరారు.

100శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

నవతెలంగాణ - వెల్దండ

ఇంటర్మీడియట్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి అధ్యాపకుడు కృషి చేయాల్సిన అవ సరం ఉందని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి వెంకటరమణ అన్నారు. బుధవారం వెల్దండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ను జిల్లా అధికారి వెంకటరమణ అకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా వెంకటరమణ చాలా అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో ఫిబ్రవరి లో జరిగే పరీక్షలలో మంచి ఫలితాలను సాధించే విధముగా విద్యార్థు లను సన్నద్ధం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశల ప్రిన్సిపల్ సంజీవరెడ్డి, కళాశాల ఏజీఎం విజయలక్ష్మి ,శివ ప్రసాద్, ప్రవీణ, శన్ముకరెడ్డి ఉన్నారు.

ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ



నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఈవీఎంలను భద్రపరిచిన గోడౌను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ లో అంతర్భాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందరి సమక్షంలో ఆయా ఈవీఎం గోదాముకు భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన తీరుపట్ల సంతృప్తిని వ్యక్తం చేసి పర్యవేక్షణ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, డిటి రఘు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నరేందర్ రెడ్డి,టీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సంపత్ కుమార్,సీపీఐ పార్టీ నుంచి శివశంకర్,వైఎస్ఆర్పీ పార్టీ నుంచి హుస్సేన్,టీడీపీ పార్టీ నుంచి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముద్ర లోన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

• అచ్చంపేట ఎస్‌బీఐ ఎడిబి బ్రాంచ్ మేనేజర్ బాషా

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

జనవరి 2024 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పది లక్షల రూపాయల రుణ సౌఖర్యమైన ప్రధానమంత్రి ముద్ర యోజన లోన్ మేళాను ప్రజలు, వ్యాపారులు సద్వినియోగపరచుకోవాలని భారతీయ స్టేట్ బ్యాంక్, ఎడిబి, అచ్చంపేట శాఖా మేనేజర్ బాషా బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రధాన బ్రాంచ్ మరియు ఎడిబి అచ్చంపేట బ్రాంచ్‌లో జనవరి 11 నుండి జనవరి 12 వరకు మేళా నిర్వహించబడుతోందని తెలిపారు. పది లక్షల రూపాయల వరకు ఎలాంటి ఆస్తి తనఖా లేని వ్యాపార రుణ సౌఖర్యమన్నారు. ఈ రుణ సదుపాయాన్ని పొందుటకు ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగ హామి కానీ , ఆస్తి తనఖా కాని అవసరం లేదని తెలిపారు. ముద్ర లోన్ రుణ సౌఖర్యము పొందాలనుకున్న ఆర్జీదారులు సంబంధిత దరఖాస్తు పత్రంతో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పత్రం, వ్యాపార అనుమతి/ నమోదు పత్రం, రెండు పాస్‌ఫోర్ట్ సైజు ఫోటోలతో పాటు వార్షిక ఆదాయ పన్ను రిటర్న్ (అవసరమును అనుసరించి) పత్రములతో పై సూచించిన బ్రాంచ్‌లలో జనవరి 11 నుండి జనవరి 12 వరకు సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరముల కొరకు ఎస్‌బిఐ ప్రధాన బ్రాంచి మరియు ఎడిబి బ్రాంచ్‌లలో సంప్రదించాలని తెలిపారు.

రహదారికి ముళ్ళకంప తొలగింపు

నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ 2వ వార్డ్ నుండి చందయిపల్లి హనుమాన్ టెంపుల్ వరకు 2వ వార్డు వరకు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆదేశాల మేరకు 13వ వార్డ్ కౌన్సిలర్ కావాలి శ్రీనివాసులు ఆధ్వర్యంలో రోడ్డు కిరువైపులా ముళ్లకంపలను తీశారు.వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ముళ్ల కంపలతో ఇబ్బంది కలుగుతుందని రైతులు ఎమ్మెల్యేకు తెలపడం తో వాటిని తొలగించాలని ఆయన ఆదేశించారు కార్యక్రమంలో 2వ వార్డు కాంగ్రెస్ నాయకులు గబ్బి రాజశేఖర్, జంగిటి వేణు, వీర్ల శ్రీకాంత్, మధు, ఎల్లయ్య, శేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు

వాలీబాల్ పోటీలో విన్నర్ పెద్దకొత్తపల్లి వాసి



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణ స్టేట్ ట్రాన్స్, డిస్కం వాలీబాల్ పోటీలు ఉమ్మడి మహబూబ్ నగర్ లో నిర్వహించారు. ఈ పోటీలలో ట్రాన్స్‌లో పనిచేస్తున్న పెద్ద కొత్తపల్లి మండలానికి చెందిన సూగుర్ నాగరాజు పాల్గొని బెస్ట్ ఆటగాడు గారిని నిలిచి వాలీబాల్ జట్టుకు రెండో బహుమతి తెచ్చాడు. వాలీబాల్ లో రెండో బహుమతి సాధించేందుకు కృషిచేసిన సూగుర్ నాగరాజును స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, పలు పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు సూగుర్ నాగరాజును అభినందించారు.

జంగి రెడ్డికి ఘన నివాళి

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామ మాజీ సర్పంచ్ జంగి రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ అకస్మాత్ గా చనిపోయారు. విషయాని తెలుసుకొని వారి నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించి అండగా ఉంటానని అన్నారు. తాడూరి గ్రామానికి సర్పంచిగా కొన్ని ఏళ్లుగా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, నాయకులు గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరణ



నవతెలంగాణ - వంగూరు

పత్రికలు నిజాయితీ ఒరవడితో పని చేస్తే గుర్తింపు పొందుతారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. వంగూరు మండల కేంద్రంలో 2024 నవ తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక అన్నప్పుడు నిబద్ధత నిజాయితీ తప్పు ఒప్పులను నిక్కచ్చిగా తేల్చి వ్రాసినప్పుడే పత్రికకు గుర్తింపు వస్తుందన్నారు. నవతెలంగాణ పత్రిక నిజాయితీ ఒరవడితో పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ పత్రిక లాగే మిగతా పత్రికలు నిక్కచ్చిగా ఉన్నప్పుడు గుర్తింపు ఉంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కేవీఎస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పండితు రావు అల్వాల్ రెడ్డి పాండురంగారెడ్డి రాజశేఖర్ రెడ్డి పరశురాములు శంకర్‌యాదవ్, తిరుమలేష్, యాదగిరిరావు, తాహసిల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయభాస్కర్ తదితరులు ఉన్నారు.

అచ్చంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

• పేదల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం • అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





నవ తెలంగాణ- వంగూరు

పేదల అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. వంగూరు మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో నూతన రేషన్ షాపు ప్రారంభోత్సవానికి వెలుమల్లపల్లి గ్రామంలో స్ట్రీట్ లైట్స్ ప్రారంభం మరి కొండారెడ్డిపల్లి గ్రామంలో ఆర్మీ జవాన్ యాదయ్య జ్ఞాపకార్థంతో గ్రంథాలయాన్ని భూమి పూజ బీసీ కమిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లంపల్లి నుండి వంగూరు వరకు బీటి రోడ్డు అంగన్వాడి బిల్డింగు వెలుమల్లపల్లిలో కావలసిన సిసి రోడ్లు కూడా వేయిస్తానని, సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం అయిన కొండారెడ్డిపల్లి లో 25 లక్షల వ్యయంతో గ్రంథాలయాన్ని వీర జవాన్ యాదయ్య జ్ఞాపకార్థంతో అన్ని విధాలుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, మరియు బీసీ కమిటీ హాల్ 25 లక్షల వేయి ఎంతో నిర్మించడం జరుగుతుంది అని భూమి పూజ చేశారు. ఈ విధంగా సీఎం రేవంత్ రెడ్డి సొంత మండలం వంగూరును అన్ని విధాలుగా ముందంజలో అభివృద్ధి చేయటంలో ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బక్కయ్య లింగమ్మ భారతమ్మ జడ్పిటిసి కెవిఎస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ప్రచార కార్యదర్శి పాండురంగారెడ్డి పరుశరాములు అల్వాల్ రెడ్డి రంగారావు రాజశేఖర్ రెడ్డి , అచ్చంపేట అసెంబ్లీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య , ముత్యాల లక్ష్మారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి ,నారాయణరెడ్డి , శంకర్ యాదవ్ సలేశ్వరం ఉడుత మల్లేష్ గెల్వాల్ రావు రఫీ, ఖయ్యూమ్ తాహసిల్దార్ కిరణ్మయి ,ఎంపీడీవో విజయభాస్కర్, డీలర్లు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

15వ నరేంద్ర మోడీ చెంచులతో సమావేశం

నవతెలంగాణ -కందనూలు



దేశవ్యాప్తంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎం జన్‌మన్ యోజన) పథకం ప్రవేశపెట్టిందని అందులో భాగంగానే ఈనెల 15వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెంచులతో వర్చువల్ గా నిర్వహించే సమావేశానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఢిల్లీ నుంచి వర్చువల్ గా ప్రధాని నిర్వహించే సమావేశపు ఏర్పాట్లు, జన్ మన్ పథకం అమలుపై బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....ఈనెల 15వ తేదీన 1000 మందితో చెంచులతో ప్రధాని వర్చువల్ సమావేశానికి కావలసిన అన్ని ఏర్పాట్లను మన్ననూర్ గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులను ఆహ్వాని ంచాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, ఐటీడీఏ ప్రాజెక్ట్ మేనేజర్ జాఫర్ హుస్సేన్, శ్రీకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో పెద్దకొత్తపల్లి కళా ప్రదర్శన

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

హైదరాబాదులోని రవీంద్ర భారతి కళాభవను లో మంగళవారం సార పల్లి కొండలరావు ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన జానపద కళాకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు రోడ్డు రవాణా సంస్థ బీసీ సంక్షేమ శాఖ మత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరైనట్లు మండల జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు తుపాకుల వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు ముఖ్య భూమిక పోషించారని, వీరికి నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిజమైన గుర్తింపు ఇవ్వలేదని, అదేవిధంగా అమరవీరులకు కూడా ఇలాంటి ప్రోత్సాహం ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం కవులకు కళాకారులకు దివ్యాంగులకు సమానంగా 6000 పెన్షన్ ఇచ్చే అంశాన్ని సీఎంతో చర్చి తామని, వీరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చినందుకు కళాకారులందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. తుపాకుల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన బేడ బుడగ జంగాలు గడ్డం బ్రదర్స్ యాదగిరి , భాస్కర్, నరహరి , పర్వతాలు, సుభాష్, కుమార్, సహదేవుడు, లక్ష్మీ నరసింహ స్వామి మరియు తుపాకుల వెంకటేష్ , చిన్న కొత్తపల్లి నరసింహ తదితరులు వివిధ వేషధారణలో పాల్గొని సభను విజయవంతం చేశామని ఆయన పేర్కొన్నారు.

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మెల్యే వంశీకృష్ణకు వినతి

నవతెలంగాణ - అచ్చంపేట

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) అచ్చంపేట డివిజన్ ఉపాధ్యాయ బృందం బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు.నూతన సంవత్సర క్యాలెండర్ ను డైరీని అంద జేశారు.ఉపాధ్యాయ సమస్యలైన సిపిఎస్‌ను రద్దు చేయాలని ,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధణ., బకాయిగా ఉన్న మూడు డీఏలను విడుదల చేసి, పిఆర్సీ అమలు చేయాలన్నారు. పీఇటి పోస్టుల ఉన్నతీకరణ, 317 జీవో బాధితులకు న్యాయం, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ తో ప్రమేయం లేకుండా ప్రమోషన్లు కల్పించలన్నారు.బదిలీల నిర్వహణ,పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించి స్వీపర్లు మరియు స్కావెంజర్ల నియామకం, పాఠశా లలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించాలన్నారు.మన ఊరు -మన బడి కార్యక్రమం పనులు అన్ని పాఠశాలలో పూర్తిస్థాయిలో నిర్వహించాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఉన్నతి కార్యక్రమాలపై సమీక్ష,

వంట కార్మికులకు జీతాలు పెంచి, ప్రతినెల బిల్లులు సకాలంలో అందజేత మొదలగు అంశాలపై దాదాపు 40నిమిషాలు చర్చించి,వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. పై సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేటందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు కొంగర శ్రీనివాసులు, పెంట్యా నాయక్, జిల్లా నాయకులు జగదీశ్వర్, అరవిందరావు, రమేష్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సభ్యులు రమేష్ రాథోడ్, సతీష్ కుమార్, గోవర్ధన్, నాచ, కమలేకర్ నాగేశ్వర్ రావు, ఆంజనేయులు, రాజేష్ రాంగోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి ,చంద్రశేఖర్, శివప్రసాద్, తిరుపతయ్య, రవీందర్ రెడ్డి,లింగస్వామి, ఉత్తర కుమార్, లాలు, మహేష్, శివ, రామారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం ను కలిసిన స్త్రీనిధి ఉద్యోగులు

నవ తెలంగాణ- కందనూలు

సెర్ప్ మరియు మెప్మా సిబ్బందికి అమలుపరుస్తున్న విధంగా స్త్రీ నిధి సిబ్బందికి కూడా పే స్కేల్ వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్కను స్త్రీనిధి ఎంప్లాయ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగపూర్ రాములు బుధవారం సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. మహిళ సంఘ సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్త్రీనిధి సంస్థను ఏర్పాటు చేసిందని ,సెర్ప్ మరియు మెప్మా సమన్వయం తో లక్ష్యం నెరవేరే దిశగా స్త్రీనిధి సంస్థ ఉద్యోగులు నిరంతరం కష్టపడుతున్నారని వారికి సెర్ప్ మరియు మెప్మా సిబ్బందికి అమలుపరిస్తున్న విధంగా పేస్కేల్లు వర్తింప చేయాలని, స్త్రీనిధి సంస్థను ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ పై అంశాల అమలుకు సంబంధిత శాఖ మంత్రి తో కలిసి నిర్ణయం తీసుకుంటామని తెలిపినట్టు అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు.

వెంకటయ్య ముదిరాజ్ కు ఘన సన్మానం

నవతెలంగాణ- వెల్దండ



జిల్లా మత్స్యశాఖ సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికైన కాసారం వెంకటయ్య ముదిరాజ్ ను వెల్దండ ముదిరాజ్ మహాసభ ఆధ్వ ర్యంలో బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ నాయకులు మాట్లాడుతూ.. మండలంలో మత్స్యశాఖ ను అభివృద్ధి పదంలో నడిపించాలని వెంకటయ్య ని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహా సభ మండల అధ్యక్షులు బాధపెల్లి మల్లేష్ ముది రాజ్ , మహా సభ నాయకులు డైరెక్టర్ శేఖర్ బాలరాజు, లింగం, మల్లయ్య, చంద్రయ్య , గణేష్ , కృష్ణయ్య , లక్ష్మయ్య , ఉపసర్పంచ్ నర్సింహ్మా , ఎర్ర శీను శ్రీశైలం, మల్లేష్, శేఖర్, దేవేందర్ , శ్రీను , యాదయ్య , లాలయ్య , శంకర్ , బాలకృష్ణ ,శివ రాజు పాల్గొన్నారు.

సైన్సు ఉపాధ్యాయులకు ఒక రోజు సైన్స్ సెమినార్

నవ తెలంగాణ కందనూలు

విజ్ఞాన శాస్త్ర బోధనలో సమకాలిన సమాజంలో వ్యక్తిగత సామాజిక అవసరాలు తీర్చే విధంగా సామాన్య శాస్త్రాన్ని బోధించడం కొరకు, ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాలు పెంచడం కొరకు జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28వ తేదీని పురస్కరించుకొని సైన్సు ఉపాధ్యాయులకు ఒక రోజు సైన్స్ సెమినార్ ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

కందనూలు జిల్లాను అభివృద్ధి మార్గంలో నడిపించాలి : సీపీఐ



నవతెలంగాణ కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లక్ష్మణాచారి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం బాల నరసింహ మాట్లాడుతూ గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కొనసాగడం చేత గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇలాగైనా కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి అనే ఆలోచనతో నవంబర్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ పార్టీ కలిసి రాష్ట్రవ్యాప్తంగా పనిచేయడం చేత కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శాసన సభ్యులు విజయం సాధించడం ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం నలుగురు శాసనసభ్యులు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కాళహస్తికట్టుగా జిల్లాను ప్రగతి మార్గంలో నడిపించాలని ఆయన కోరారు. ఈనెల 12 శుక్రవారం 11 గంటలకు సాయి గార్డెన్ లో నిర్వహించే అభినందన సభకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు. ఎక్సైజ్ ప్రోహిబిషన్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్సీ కూచుకున్న దామోదర్ రెడ్డి శాసనసభ్యులు డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందన సభకు హాజరవుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ, కె కేశవులు గౌడ్, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సిపిఐ టౌన్ నాయకులు గోపి చారి, కొత్త రామస్వామి పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

- జిల్లా ఇమునైజేషన్ అధికారి రవికుమార్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం వచ్చే వారికి ఆరోగ్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని జిల్లా ఇమునైజేషన్ అధికారి రవికుమార్ సిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమునైజేషన్ అధికారి రవికుమార్ ఆకస్మిక తనికి చేశారు. అందులో భాగంగా ఆరోగ్య కేంద్రంలోని వ్యాక్సిన్లను ,ఫీర్జీలను, మెడిసిన్సులను వీటిని నిల్వంచ పద్ధతులను పరిశీలించారు. ఆయన వెంట అధికారులు సాగర్, శ్రీను ,పెద్దకొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టెక్నీషియన్ లక్ష్మీ నరసింహ గౌడ్ ,బాలాజీ సింగ్ తదితర సిబ్బంది ఉన్నారు.

ప్రతి విద్యార్థి విజయం సాధించే దిశగా చదవాలి..

- ఐక్యత ఫౌండేషన్ నాయకులు రమేష్ నాయక్..

నవ తెలంగాణ- వెల్దండ

ప్రతి విద్యార్థి విజయం సాధించే దిశగా చదవాలనీ ఐక్యత ఫౌండేషన్ నాయకులు రమేష్ నాయక్ , యంపీటీసీ రాములు అన్నారు. బుధవారం వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన స్కాన్ అండ్ లెర్న్ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆ దిశగా విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న ఐక్యత ఫౌండేషన్ సేవలు అమోఘమన్నారు. విద్యార్థులు ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని విద్యలో రాణించి పుట్టిన గ్రామానికి , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలేని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కదారిబి జంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, అల్లాజీ, సద్దాం, మల్లేష్, షాంపూరి లక్ష్మయ్య, ఉడుతల అల్లాజీ పాటు తదితరులు ఉన్నారు.

పది పరీక్షలకు విద్యార్థులకు సన్నద్ధం చేయాలి



నవతెలంగాణ- కందనూలు

పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేస్తూ వెనకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను డిఈవో గోవిందరాజులు ఆదేశించారు. బిజినపల్లి మండలంలోని మంగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం డిఈవో గోవిందరాజులు ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థులకు అమలుపరుస్తున్న ఎఫ్ఎల్, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'లక్ష్య' కార్యక్రమంలో నిర్దేశించిన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో తరగతి గదిలో అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, చదువు పట్ల ఆసక్తి పెంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థులు రోజూ పాఠశాలకు హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రగతి గురించి చర్చించాలని సూచించారు.పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని సబ్జెక్టు ఉపాధ్యాయులను డీఈవో ఆదేశించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామనికి చెందిన పంగ మోగులాలు(43) గత వారం రోజుల క్రితం ఆక్సిడెంట్ లో చనిపోయారు. విషయాన్ని తెలుసుకోని బుధవారం స్థానిక ఎమ్మెల్యే వారి నివాసానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. మొగులాలుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిల్లలను ఓదార్చే మనో ధైర్యం కల్పించి అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, నాయకులు గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 4
జోగులాంబ గద్వాల
గురువారం | జనవరి 11, 2024 | www.navatelangana.com

మంత్రిని కలిసిన మక్తల్ ఎమ్మెల్యే



ఊట్కూర్ : హైదరాబాదులో పౌర సరఫరా నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు.

మంత్రికి శుభాకాంక్షలు



ధరూరు : జోగులమ్మ గద్వాల జిల్లా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ అధ్వర్యంలో బుధవారం తెలంగాణ ప్రజాభవన్ సచివాల యంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గద్వాల్ నియోజకవర్గ సమస్యలు, సివిల్ సప్లయ్ కి సంబంధించిన పలు అంశాలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.

ఎస్జీఎఫ్ఐ నెట్‌బాల్ పోటీల్లో గురుకులం విద్యార్థుల ప్రతిభ



ధన్వాడ : స్థానిక కొండాపూర్ గిరిజన గురుకుల నెట్బాల్ అకాడమీకి చెందిన పరమేష్ , ఏ సిద్ధు , అశోక్ లు ఈ నెల 3 నుంచి 9 వరకు దేశ రాజధాని ఢిల్లీలోని త్యాగరాజ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 67వ. జాతీయస్థాయి పాఠశాలల క్రీడా సమైక్య ఎస్జీఎఫ్ఐ 14 సంవత్సరాలలోపు బాలుర నెట్బాల్ పోటీలలో తెలంగాణకు ప్రాతినిథ్యం వహించినట్లు కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ తెలిపారు. సెమీఫైనల్ మ్యాచ్లో కర్ణాటక జట్టును 18- 15 స్కోర్ తో ఓడించి ఫైనల్ మ్యాచ్లో స్థానిక ఢిల్లీ జట్టు తో 09 -13 స్కోర్ తో ఓడి 1 రన్నర్ ఆఫ్, సెకండ్ ప్రైస్, సిల్వర్ మెడల్ సాధించారు. వీరిలో పరమేష్ సెంటర్ , సిద్ధు గోల్ అటాకర్ , అశోక్ గోల్ షటర్ స్థానాలలో ఆడి జట్టుకు సిల్వర్ మెడల్ రావడంలో కీలక భూమిక ప్రదర్శించారని తెలిపారు . వీరి ప్రదర్శన పట్ల గురుకులం ఓ ఎస్ డి రాజేందర్ రెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్ , నెట్ బాల్ అకాడమీ చైర్మన్ రాజారాం వైస్ ప్రిన్సిపాల్ సురేష్ రావు , నాగమణి , నెట్ బాల్ అకాడమీ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.



జీపీ కార్యాలయం ప్రారంభం

గట్టు : మండలంలోని అంతంపల్లిలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయులుగౌడ్ ఎమ్మెల్యేకు శాలువా కప్పి , పూలదండ వేసి ఘనంగా సత్కరించారు. వాల్మీకి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి వాల్మీకి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే, సర్పంచ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. నూతన పంచాయతీ కార్యాలయం, కమ్యూనిటీ హాల్ , పల్లె ప్రకృతి వనం, సీసీరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఇలాంటి అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాలను అభివృద్ధి చేసుకున్నట్లు వివరించారు. కేసీఆర్ నాయకత్వంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవడం సాధ్యమైందని అన్నారు. ఇదేవిధంగా భవిష్యత్‌లో కూడా ఎమ్మెల్యే సహాయ సహకారాలు తమ గ్రామంపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 ఏళ్లలో సాధ్యం కానీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ తో సాధ్యం కావడం జరిగిందని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో గ్రామపంచాయతీ బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. గ్రామాల అభివృద్ధికి పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, కార్యక్రమం, రైతు వేదిక, ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్, పారిశుద్ధ్య కార్మికులను, ఏర్పాటు చేసి గ్రామాలలో చెత్త,చెదారం లేకుండా ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందిస్తూ. మన ఊరు మనబడి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పాఠశాలను కార్పొరేట్ స్థాయికి తీర్చిదిద్దామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అభివృద్ధిలో కొంత ఇబ్బందిగా కలుగుతుందన్నారు. ఎవరు కూడా అధైర్య పడకండి సమన్వయంతో వేచి చూద్దాం.. గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ బాసు శ్యామల , వైస్ ఎంపీపీ సుమతి, సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, గడ్డం కృష్ణారెడ్డి, బజారి, అలీ, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, భాస్కర్ గౌడ్, నాయకులు , కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీ సమావేశం



ధరూరు : జోగులాంబ గద్వాల్ జిల్లా కార్యాలయంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ ఆధ్వర్యంలో బుధవారం ధరూర్ మండలం కమిటీతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితిని బలోపేతం చేసే విధంగా పనిచేయాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. అలాగే రాబో యే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే విషయమై గ్రామ కమిటీ నాయకుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, మండల అధ్యక్షులు గోవిందు, కార్యదర్శి మునేప్ప, ప్రధాన కార్యదర్శి రాము, పరుశరాముడు, వీరేష్, అంజనేయులు, మల్దకల్, మండల కమిటీ నాయకులు, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నారాయణపేటటౌన్ : స్థానిక ప్రభుత్వ పాఠశాల శివాజీ నగర్ పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చక్కగా చిత్రపటాలను, ఉపయోగిస్తూ విద్యార్థులను ఆకట్టుకునేలా, తల్లిదండ్రులు ఆశ్చర్య పోయేటట్లుగా బోధనలను చేశారు. స్వయం పరిపాలన దినోత్సవంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా మాధవ్ 5వ తరగతి విద్యార్థి, నవీన్ మండల విద్యాధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా ఎం.నవీన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చక్కగా బోధించిన విద్యార్థులకు డిఆర్పి అపర్ణ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బలరాంనాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జీపీఎఫ్ డబ్బులను చెల్లించాలి : తపాస్



నారాయణపేటటౌన్ : జీపీఎఫ్ డబ్బులను త్వరగా చెల్లించాలని తపాస్ జిల్లా అధ్యక్ష , కోశాధికారులు షేర్ కృష్ణారెడ్డి, కిషోర్ కుమార్‌లు కోరారు. బుధవారం నారాయణపేట జిల్లాలో 20 మంది ఉద్యోగులకు సంబంధించి జీపీఎఫ్ లోన్స్, పార్ట్ ఫైనల్, ఫైనల్ పేమెంట్స్ త్వరగా ఇవ్వాలని జిల్లా పరిషత్ సీఈవో శైలజ కు వివిధ డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019-20 నుంచి 2022-23 వరకు ఆన్లైన్ స్లిప్స్ కొరకు వర్క్ ను త్వరగా ప్రారంభించాలని కోరారు. సీఈఓ శైలజ స్పందిస్తూ సంక్రాంతి పండుగ తర్వాత తప్పక ఉద్యోగులకు సంబంధించిన అన్ని రకాల వాటిని క్లియర్ చేసే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట అర్బన్ రూరల్ అధ్యక్షులు మనే శ్యాం ప్రసాద్ విశ్వనాథ్ రెడ్డిలు పాల్గొన్నారు.

రైతులకు రుణాలందించడంలో..

బ్యాంకర్లు సహకరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బ్యాంకర్లు రుణాలు అందజేయడంలో జిల్లా ప్రజలకు, రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి ఎం. సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఐ డీ ఓ సీ సమావేశ మందిరంలో బ్యాంకర్ల తో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకర్లతో జిల్లా శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల బ్యాంకు వారిగా గ్రామ పంచాయతి, రైతు వేదికలలో ఎవరు ఎంత టార్గెట్ రీచ్ అయ్యారన్నది మీ స్తాయి లో సమావేశం ఏర్పాటు చేసుకొని ఉన్న సమస్యలను మా దృష్టి కి తీసుకురావాలని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులకు అవసరమయ్యే రుణాలు ,విద్యా కు సంబంధించిన రుణాలు మంజూరు చేయాలన్నారు . ఈ సందర్భంగా బ్యాంకర్ల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఎక్కడ ఏ సమస్య ఉందో వివరాలు ఇవ్వాలని, అధికారులు, బ్యాంకర్లు సమన్వయము తో పని చేయాలన్నారు. బ్యాంకర్ల వారిగా ఇచ్చే డేటా కరెక్ట్ గా ఉండాలని, సంబంధించిన అధికారులు ఉండాలని ఎల్ డి ఎం కు ఆదేశించారు. గద్వాల్ నియోజకవర్గ శాసనసభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో గొర్రెలకు , పశువులకు స్వయం ఉపాది కోసం అందరి సహకారం తో కొన్ని పథకాలు తీసుకొస్తే బాగుంటుందని అన్నారు. నాబార్డు ద్వారా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు.బ్యాంకుల వారీగా ప్రణాళిక లు రూపొందించుకొని ఈ ఆర్థిక సంవత్సరం మెరుగు పరచా లని అన్నారు.పి ఎం ఇ బి వై, పి ఏం జె బి వై ఇన్సూరెన్స్ పథకాలు అర్హులైన అందరికి అందేలా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. ప్రణాళిక బద్ధంగా రుణాలు చెల్లించేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ దిభో జిత్ బౌర ,ఎల్ డి ఏం అయ్యప్ప రెడ్డి, జెడ్పి సి.ఈ.ఓ కాంతమ్మ , జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాఎస్బిఐ, యూనియన్ బ్యాంక్, ఏపీజీవీబీ, తదితర బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు..

రైస్ మిల్లర్లు కోటా పూర్తి చేయాలి..

ఖరీఫ్, రబీ కి సంబంధించిన కష్టమ్స్ మిల్లింగ్ రైస్ (బియ్యం) ను ఈ నెల 20 వరకు రైస్ మిల్లర్లు పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్సు హాలు నందు జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి ఆయా మిల్లర్లు బియ్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఇచ్చే సీఎం ఆర్ బియ్యాన్ని 100శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలనీ అన్నారు. ప్రతి రోజు మిల్లింగ్ కెపాసిటీని బట్టి రైస్ ను 100శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి రోజు మిల్లు కు ఉన్న కెపాసిటీ ని బట్టి డైలీ టార్గెట్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక్కో రైస్ మిల్లును రివ్యూ నిర్వహించి వారికి కేటాయించిన బియ్యం, ఉన్న బ్యాలెన్స్ ను మిల్లు కేపసిటిని బట్టి 10 రోజులలో ఖరీఫ్ ,రబీ దాన్యాన్ని పూర్తి చేయాలనీ ఆదేశించారు. ప్రభుత్వానికి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం అందించని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసలు , డీఎం, విమల , కనకయ్య, మంగమ్మ, రైస్ మిల్లర్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై పటిష్ట నిఘా ఉంచాలి

- ఆయా కేసులలో పకడ్బందీ విచారణ చేపట్టి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి
- పోలీస్ స్టేషన్ లలో అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్ పని తీరును మెరుగుపర్చుకోవాలి : ఎస్పీ



జోగులాంబ గద్వాల : జిల్లాలో మాదకద్రవ్యాల ఉత్పత్తి , సరఫరా, రవాణా పై పోలీస్ అధికారులు పూర్తి స్థాయిలో పటిష్ట నిఘా ఉంచాలని, అట్టి కేసులలో పకడ్బందీగా విచారణ చేపట్టి నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేయాలని అలాగే పోలీస్ స్టేషన్ లలో కొనసాగుతున్న ఫంక్షనల్ వర్టికల్ పనితీరు ను మెరుగుపరుచుకోవాలని ఎస్పీ రితిరాజ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పోలీస్ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించి యువత భవిష్యత్ ను చిన్న బిన్నం చేస్తున్న మాదక ద్రవ్యాల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలు, NDPS (Narcotic Drugs Psycotropic Substances Act) Act గైడ్ లైన్స్ ప్రకారం కేసులు నమోదు, విచారణ, పంచనామా చేపట్టే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా అదనపు ఎస్పీ ఎన్. రవి మాదక ద్రవ్యాలకు సంబంధించి సమాచారం వచ్చినప్పుడు అనుసరించవలసిన విధివిధానాలు, రైడింగ్, విచారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కేసు నమోదు, శాంపిల్ సేకరణ, పంచనామా నిర్వహణలో పాటించాల్సిన నియమాలు, ప్రాపర్టీ డిస్పోసల్, చార్జి షీట్ సమయంలో పాటించాల్సిన నియమాలను పోలీస్ అధికారులకు వివారించారు. ఈ సందర్భంగ ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల కేసులో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పకడ్బదీగా లోతైన విచారణ చేపట్టాలని అన్నారు. ఫీల్డ్ లో, రోడ్ ల మీద మాదకద్రవ్యాలు పట్టుబడితే అనుసరించిన విధి విదానాలపై పోలీస్ అధికారులు పూర్తి అవగాహన ను కలిగి ఉండాలని అన్నారు. ఆయా కేసులలో నిందితులకు తప్పకుండా శిక్ష పడేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు.ఆయా కేసులలో ప్రాపర్టీ డిస్పోసల్ ను జిల్లా మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి నిర్ణయం మేరకు చేయబడుతుందని అన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ లలో రెగ్యులర్ గా అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్ అయిన రిసెప్షన్ మేనేజ్మెంట్, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్, స్టేషన్ రైటర్స్, కోర్టు డ్యూటీ, వర్టికల్ లలో పనితీరును మెరుగుపరుచుకోవాలని, అందుకు ఆయా విభాగాల సిబ్బంది పై నిరంతర పర్యవేక్షణ చేయలని సూచించారు. ఈ వారం లో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టి నో నంబర్, ఫేక్ నంబర్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ లను గుర్తించి వాహనాలను సీజ్ చేయలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్పీ వేంకటేశ్వర్లు, గద్వాల్, అలంపూర్, శాంతి నగర్ సీ ఐ లు శ్రీనివాస్, రాజు, శివ శంకర్ లు, అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

ఉండవల్లి / గట్టు : జోగులాంబ గద్వాల కలెక్టర్ బీ. ఎం సంతోష్‌ను అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను పూలమాల, శాలువాతో ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం నూతనంగా వచ్చిన కలెక్టర్‌కు సమస్యలు విన్నవించారు. అలాగే గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గట్టు మండలంలో విద్య, అభివృద్ధిపై దృష్టిసారించాలని కోరారు. కార్యక్రమంలో భారతరాష్ట్ర సమితి కార్యకర్తలు రవి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడికి శుభాకాంక్షలు



గట్టు : మండలంలోని బలిగేరా గ్రామంలో గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బాసు హనుమంతు నాయుడుకి గట్టు గ్రామ వాల్మీకి సంఘం నాయకులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసాల బజారి, రోలి కృష్ణ,ఎస్ ఆంజనేయులు,జక్కుల ముని, జక్కి ఆంజనేయులు, జి తిమ్మప్ప, తిమ్మప్ప,యర నర్సింహులు, వీరప్ప, వీరేష్, జంగ శగాళ్ల నర్సింహులు,జయన్న, కిష్టం, బంధమీద కృష్ణ, అంజి,భీముడు, రామకృష్ణ, శివ, మల్లేష్,వీరప్ప,నగేష్, మధు, రాజ్ తదితరులు పాల్గొన్నారు

స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత



గట్టు : మండల కేంద్రంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాసు హనుమంతు నాయుడి జన్మదిన సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ జగదీష్ భాష శాముల హనుమంతు నాయుడు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఆడాలని, మానసిక ప్రశాంతత ఉంటే చదువు పైన దృష్టి పెరుగుతుందని, మంచి మార్కులు సాధించి మండలానికి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ గోపీలత, మాజీ సర్పంచ్ సామేలు, రాజు నాయుడు, బాసు గోపాల్, రాజగోపాల్, వీరేష్, నరసింహ, కురువ చంటి, జి సంతు, పాఠశాల సిబ్బంది , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు



గట్టు : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు పాఠశాలలో సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కేజీబీవీ గురుకుల పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గులు వేస్తున్న విద్యార్థిని విద్యార్థులతోపాటు ముగ్గులు ఎలా వేయాలి.. ముగ్గుల ప్రాముఖ్యతను గట్టు సర్పంచ్ తెలిపారు. వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని సంక్రాంతి వైభవం పుట్టిపడేలా రంగురంగులతో ముగ్గులు వేశారు. విద్యార్థినులు కూడా ఈ సంక్రాంతి పర్వదినాన ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణయితగా మహేష్, వనితలు వ్యవహరించారు. పోటీలో విజేతలుగా నిలిచిన వారికీ మొదటి బహుమతిగా ఉర్కుందమ్మ జూనియర్ కాలేజ్ గట్టు రూ.2016, తనూజ కేజీబీవీ గట్టు రూ.1016, మూడో బహుమతి.సంజుల జూనియర్ కాలేజ్ గట్టు రూ.1016,మానవపాడ్ గురుకుల రూ. 516 అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్ , కస్తూర్బా ప్రిన్సిపాల్ గోపిలత వెంకట్ , దేవన్న , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఏఎస్ఐ



నారాయణపేట టౌన్/ ఊట్కూర్ : అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ శ్రీదేవి, పోలీస్ కళాబృందం సభ్యులు సూచించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ స్కూలు, కళాశాలలో షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు బుధవారం గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, క్రమశిక్షణ, టైం మేనేజ్మెంట్, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తదితర విషయాలపైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఏఎస్ఐ శ్రీ దేవీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని, చిన్నప్పటి నుంచి గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగానే కష్టపడి చదవాలన్నారు. క్లాసులో విద్యార్థుల మధ్య చదువులో పోటీ తత్వం కలిగి ఉండాలని, క్రమశిక్షణ కలిగి ఉండాలని, కళాశాలలో ఎవరైనా ర్యాగింగ్ చేస్తే షీ టీమ్ నెం. 87126 70398 కాల్ చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరి పైన అయినా అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మక్తల్ మండలం, అనుగొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీసు కళాబృందం వారి ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాలు, సెల్ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయ పాలన, అమ్మాయిలు, మహిళలపై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తదితర సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులను నమ్మరాదని సూచించారు ఎలాంటి వస్తువులు ఇచ్చిన తీసుకోరాదని ఎవరికైనా అయిన అనుమానం ఉంటే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు చిన్న చిన్న కారణాలతో బడి మానేసి పనులకు వెళ్తున్నారని తోటి విద్యార్థులు ఎవరైనా బడి మానేసి పనులకు వెళ్లిన, బాల కార్మికులుగా పనిచేసిన పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు విద్యార్థి దశలో బాగా చదువుకోవాలని తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలని చిన్నతనం నుంచి ఆటలపై శ్రద్ధ కనబరచాలని ఆటలు ఆడటం వల్ల శారీరకదారుఢ్యం, చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయన్నారు విద్యార్థులు స్కూల్ అయిపోయిన వెంటనే ఇంటికెళ్లిన తర్వాత సెల్ ఫోన్ తో ఎక్కువ సమయం గడుపుతున్నారని సెల్ ఫోన్ ను ఎక్కువగా వినియోగించరాదని వాటివల్ల ఎక్కువగా అనర్థాలు జరుగుతున్నాయని విద్యార్థులు సెల్ ఫోన్ కి దూరంగా ఉండాలని సూచించారు మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసులకు తెలుపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని, అధిక స్పీడ్‌తో వాహనాలు నడిపించ రాదని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియ పరచాలని తెలిపారు. కళాబృందం సభ్యులు మా టలు, పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో షీ టీం పోలీసులు బాలరాజ్, సమీనా, లాయక్, పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



రైతుబీమా చెక్కు అందజేత



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మల్దకల్ మండలంలోని చిప్పదొడ్డి గ్రామానికి చెందిన రైతుబోయ బజారి అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులకు కుమారుడు ఆంజనేయులుకీ ప్రభుత్వం తరుపున గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా ద్వారా రూ. 5 లక్షలు రూపాయలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు వెంకటన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శేషాద్రి నాయుడు, శివన్న ,తిమ్మప్ప, వెంకటేశ్, జమ్మన్న, డోల్ తిమ్మప్ప , చిన్న ఆంజనేయులు , హనుమంతు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

డ్రైవర్ల వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



నవతెలంగాణ-కొడంగల్

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టంతో డ్రైవర్లు రోడ్డు పాలు కావడమేనని లారీ డ్రైవర్ల యూనియన్ నాయకులు అన్నారు. కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకరావడాన్ని నిరసిస్తూ బుధవారం లారీ డ్రైవర్లు కోడంగల్ పట్టణంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదం అనుకోకుండా జరుగుతుందని, ఆ నెపంతో లారీడ్రైవర్లకు పదేళ్ల జైలు శిక్ష రూ.7 లక్షల జరిమానా అంటూ తెచ్చిన కొత్త చట్టాన్ని కేంద్రం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌ను కలిసిన శంకర్ నాయక్..



నవ తెలంగాణ - వెల్దండ

హైదరాబాద్ సౌత్ జోన్ డిప్యూటీ కమిషనర్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టిన జానకి నీఎల్ హెచ్‌పిహెచ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బనావత్ శంకర్ నాయక్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. విధి నిర్వహణలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.

ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ

నవ తెలంగాణ- వెల్దండ

ఫర్టిలైజర్ షాప్‌ల నిర్వాహకులు దుకాణం ఎదుట తప్పనిగా సరిగా స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి అందులో ఎరువులు వాటి వివరాలు , ధరల పట్టిక తప్పనిసరిగా నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి మంజుల అన్నారు. బుధవారం మండల కేంద్రంతో, మండల పరిధిలోని ఆదిలాపూర్‌లోనీ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఎమ్మార్పీ ధరలకే ఎరువులను అమ్మాలన్నారు.పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం చేయాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ హబీబున్నిస, డీలర్లు, తదితరులు ఉన్నారు.

కంది పంట దగ్ధం

- రైతుకు రూ.20 వేల నష్టం

నవతెలంగాణ-మర్పల్లి

పంట పొలానికి నిప్పు అంటుకుని కంది పంట దగ్ధ మైంది. మండల కేంద్రానికి చెందిన బక్క పార్వతమ్మ 241 సర్వే నంబర్‌లోని ఎకరంనర పొలంలో కంది పంట సాగు చేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు పంట పొలానికి నిప్పంటించడంతో చేతికొచ్చిన కంది పంట పూర్తి గా దగ్ధమైందని బాధితురాలు పార్వతమ్మ కన్నీరు పెట్టుకుంది. పెట్టుబ డులు పెట్టి సాగు చేసుకున్న చేతి కోచ్చిన కంది పంట కాలి బూడిదవడంతో రూ.20 వేల నష్టం వాటిల్లిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు

వాహనాలను ఢీ కొట్టిన లారీ

- అదుపు తప్పడంతో ఘటన

నవతెలంగాణ-తాండూరు

అతివేగంతో లారీ అదుపుతప్పి ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టడంతో వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటన బుధవారం ఉదయం తాండూర్ పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లారీ నంబరు ఏపీ 22వి4765 తాండూర్ పట్టణం నుండి సిమెంటు లోడుతో కొడంగల్ రూట్ మార్గంలో ఉన్న బ్రిడ్జి దాటిన తర్వాత ఆగి ఉన్న వాహనాలను ఆదుపు తప్పి ఢీకొట్టింది. దీంతో అక్కడున్న రెండు స్కూటీలు ఒక కారును ఢీ కొట్టి ప్రహరి గోడను ఢీకొట్టింది. ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అతివేగంగా వెళ్లడమే కారణంగా కారులో కూర్చున్న ఓ ప్రయాణికునికి తీవ్ర గాయాలైనట్లుగా తెలిసింది. ప్రయాణికునికి మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తాండూర్ పట్టణ పోలీసులు తెలిపారు.

బీసీ గురుకుల పాఠశాలకు దౌల్తాబాద్ మండలంలో స్థలం కేటాయించాలి

- మండల తహసీల్దార్‌కు సర్పంచ్ శిరీష రమేష్ మెమోరండం

నవతెలంగాణ-కొడంగల్



దౌల్తాబాద్ మండలానికి కేటాయించిన బీసీ గురుకుల పాఠశాల షాద్‌నగర్‌లోని చాటన్‌పల్లిలో కొనసాగుతుందని దౌల్తాబాద్ మండల విద్యార్థుల కోసం దౌల్తాబాద్ మండల కేంద్రంలో స్థలం కేటాయిస్తే బీసీ గురుకుల పాఠశాల ఇక్కడ ఏర్పాటు కావడంతో ఈ ప్రాంత విద్యార్థులకు న్యాయం జరుగుతుందని సర్పంచ్ శిరీష రమేష్, మండల తహసీల్దార్ విజయ్ కుమార్‌కు వివరించి మెమో రండం అందించారు. సర్పంచ్ శిరీష రమేష్ మాట్లాడుతూ.. షాద్‌నగర్ లోని చాటన్‌పల్లిలో ఉన్న బీసీ గురుకుల పాఠశాలను మండలంలో స్థలం కేటాయిస్తే బీసీ గురుకుల పాఠశాల ఈ ప్రాంతానికి రావడంతో ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. మండలంలో గురుకుల పాఠశా లలు లేకపోవడంతో ఈ ప్రాంత విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువు కోవాల్సిన పరిస్థితి వచ్చిందని, దౌల్తాబాద్ మండలంలో స్థలం కేటాయిస్తే బీసీ గురుకుల పాఠశాల ఏర్పాటు కావడంతో ఈ ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కొనసాగించేందుకు అవకాశం ఉంటుందన్నారు.



విజేతలకు బహుమతులందజేత

నవతెలంగాణ-కోట్‌పల్లి

మండల కేంద్రంలో కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సంతూర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరచిన వారికి పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్కల విజయ లక్ష్మి, ఎస్సై స్రవంతి, నాయకులు పాండు, మహేందర్, తదితరులున్నారు.

సీఐ శ్రీనాథ్‌కు శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన శ్రీనాథ్‌ను శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్‌తో పాటు పలువురు బుధవారం పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సీఐని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చెక్కల ఎల్లయ్య మాట్లాడుతూ నూతన సీఐగా వచ్చిన ఆయనను మర్యాదపూర్వకంగా కలిశామని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పెద్దషా పూర్ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, పెద్ద గోల్కొండ సర్పంచ్ లక్ష్మయ్య సుల్తాన్‌పల్లి మాజీ సర్పంచ్ సిద్దేశ్వర్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్ పెద్దషాపూర్ తాండ ఉపసర్పంచ్ సురేష్ నాయక్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గంజాయితో చాక్లెట్ల తయారీ

- విద్యార్థులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న వైనం
- వింత ప్రవర్తనతో విద్యార్థులు
- ఫిర్యాదుతో ఎస్ఓటి దాడులు 8 కిలోల గంజాయి చాక్లెట్లు పట్టివేత
- రంగారెడ్డి జిల్లా కొత్తూరులో ఘటన
- అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాల ముఠా గుట్టురట్టు చేసిన ఎస్ఓటి పోలీసులు
- నిందితుల అరెస్టు రిమాండ్
- చార్మినార్ గోలి అని కవర్‌పై హిందీలో ముద్ర







నవతెలంగాణ-శంషాబాద్

మాదకద్రవ్యాల తయారీ విధానంలో అక్రమార్కులు కొత్త పుంతలు తొక్కుతున్నారు. సిగరెట్, బీడీ చుట్టలో గంజాయి పెట్టుకొని తాగే స్థాయి నుంచి గంజాయి నేడు చాక్లెట్ల రూపంలోకి వచ్చింది. చాక్లెట్లు కదా అని విద్యార్థులు కొనుగోలు చేసి దాని మత్తులో మునిగి తేలుతూ తరగతి గదిలో బయట వింతగా ప్రవర్తిస్తున్నారు. హై స్కూల్, కాలేజీ విద్యార్థులు, యువత లేబర్ వినియోగదారులుగా ఎంచుకొని గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు చేస్తున్నారు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు తరగతి గదిలో వింతగా ప్రవర్తించడంతో గమనించిన ఉపాధ్యాయులు ఆరా తీస్తే అసలు విషయం బయటకు వచ్చింది. దీనితో వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన ఎస్ఓటి పోలీసులు ముగ్గురు నిందితులను నిన్న అరెస్టు చేసి వారి వద్ద నుంచి 8 కిలోల బరువు ఉన్న గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన శంషాబాద్ జోన్ డీసీపీ కార్యాలయం పరిధిలోని కొత్తూరులో జరిగింది. ఘటనకు సంబంధించిన వివరాలను శంషాబాద్ జోన్ డీసీపీ కార్యాలయంలో బుధవారం డీసీపీ నారాయణరెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.

ఒడిస్సా రాష్ట్రంలోని జస్పూర్ జిల్లా మంగళ్‌పూర్ థానే దుద్రతా గ్రామం కునార్సాహికి చెందిన ధీరేంద్ర బెహ్రా (33)బతుకుదెరువు నిమిత్తం రంగారెడ్డి జిల్లా కొత్తూరు గ్రామానికి వచ్చి స్థిరపడ్డాడు. అక్కడ లేబర్ వృత్తి చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఇతనితో పాటు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సోమనాథ్ బెహ్రా (33), సూర్యమణి సాహు (35) కొత్తూరు పోలీస్ స్టేషన్ సమీపంలో నివాసం ఉంటున్నారు వీరిద్దరితో ధీరేంద్ర బెహ్రా పరిచయం పెంచుకొని ఒరిస్సా నుంచి చాక్లెట్లు తెప్పిచ్చి అమ్ముదామని ఒప్పించాడు. కొత్తూరు గ్రామంలో వీరు కిరాణా కొట్టు, పాన్ షాపు ఇస్తున్నారు ప్రధాన నిందితుడుధీరేంద్ర ప్రతి రెండు నెలలకు ఒకసారి ఒడిస్సా నుంచి గంజాయితో తయారు చేసిన చాక్లెట్లను తీసుకొచ్చి వారు. చార్మినార్ గోలి పేరుతో ఉన్న వాటిని ముగ్గురు కలిసి కిరాణా కొట్టు పాన్ షాప్‌లో నుండి విక్రయించేవారు. ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న ఈ పాన్ షాప్ కిరాణా దుకాణంలో గంజాయి చాక్లెట్లను మొదట్లో ఉచితంగా యువత, స్కూల్ కాలేజీ విద్యార్థులు, ఒడిస్సా, బీహార్ చెందిన వ్యక్తులకు ఇచ్చేవారు. ఉచితంగా తీసుకున్న వారిలో కొంతమంది గంజాయి చాక్లెట్లకు అలవాటు పడ్డ తర్వాత ఒక్కో చాక్లెట్ 30 నుంచి 50 రూపాయల ధరతో అమ్మేవారు. పాఠశాల పక్కనే ఉన్న పాన్ షాప్ వద్ద కొంత మంది విద్యార్థులు ఈ గంజాయి చాక్లెట్లను కొనుగోలు చేసి తినడంతో వారి ప్రవర్తనలో విప రీతమైన మార్పులు వచ్చేవి. చాక్లెట్లు తిన్న వారంతా వింతగా ప్రవర్తించడంతో వారి పరిస్థితిని గమనించిన ఉపాధ్యాయులు విద్యార్థులను అడిగి విషయం రాబట్టారు. సమాచారం మేరకు వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గుట్టు రట్టయింది. పోలీసులు దాడులు చేసి నిన్న 9వ తేదీన ముగ్గురు అంతరాష్ట్ర మాదకద్రవ్యాల వ్యాపారుల ముఠాను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి రూ. 1. 30 లక్షల విలువైన 8 కిలోల బరువున్న 42 ప్యాకెట్ల గంజాయి ప్యాకెట్ల పాటు మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి చాక్లెట్లు ఒడిస్సా రాష్ట్రం నుంచే వీళ్లు ఇక్కడికి తీసుకొచ్చి విక్రయాలు అమ్ముతున్నారు. మరికొన్ని చోట్ల కూడా ఇలాంటి అమ్మకాలు జరుగుతున్నట్లు దష్టికి వచ్చింది. ఈ గంజాయి చాక్లెట్లలో ఏ ఏ పదార్థాలు కలిపి తయారు చేస్తున్నారని నిర్దిష్ట సమాచారం ల్యాబ్ పంపి వివరాలు సేకరిస్తున్నారు. అన్ని కేంద్రాలలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా విక్రయాలపై నిర్దిష్టమైన కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని డీసీపీ వెల్లడించారు. నిందితులపై ఎన్‌డిపిఎస్ 1985 చట్టం యు/ఎస్, 8 (సి), ఆర్ డబ్ల్యు 20 (1) (బి) (2) (బి) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు శంషాబాద్ జోన్ డిసిపి కె. నారాయణ రెడ్డి, అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే. రామ్ కుమార్, డిప్యూటీ ఆఫ్ పోలీస్ రషీద్ మార్గదర్శకత్వంలో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్, అడిషనల్ డిప్యూటీ కమిషనర్‌ఆఫ్ పోలీస్ నారాయణ్ గౌడ్, ఏసిపిపి.రామచందర్ రావు కొత్తూరు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వి. నర్సింహారావు, ఎస్ఓటి శంషాబాద్ జోన్ ఇన్‌స్పెక్టర్ బీ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. చాకచక్యంగా నిందితులను అరెస్టు చేసి గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్న ఎస్ఓటి పోలీసులకు త్వరలో రివార్డు అందజేస్తామని తెలిపారు.

తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నీరజా బాల్ రెడ్డి..?





- రేపో..మాపో...
  అధికారికంగా ప్రకటన

నవతెలంగాణ-తాండూరు

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే వివిధ రకాల కార్పొరేషన్ చైర్మన్‌ల నియామకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా నామినేట్ పదవులు కూడా రేపో మాపో రద్దు కావచ్చని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సీఎం ఇదివరకే మార్కెట్ కమిటీ రద్దు పై ప్రకటన చేశారు. ఆయా జిల్లాలో మార్కెట్ కమిటీలు ఏర్పాటుకు సన్నాహాలు తీసుకోవాలని ఇదివరకు తెలిపారు.కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇచ్చే దిశగా నామినేట్ పదవులను కట్టబెట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. గత ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో నియమించిన చైర్మన్లు కొనసాగుతున్నారు. వారందరినీ కూడా తొలగించేందుకు ప్రభుత్వం తొలగించేందుకు సిద్ధమయ్యింది. తాండూరు నియోజకవర్గంలో ఇదివరకు టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఇచ్చిన నామినేట్ పదవులు తొలిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. పదవి కాలం పూర్తి కాకుండానే ప్రభుత్వం తనకున్న అధికారాలతో తమ పార్టీకి చెందిన వారికి నామినేట్ కట్టబెట్టుకునే అవకాశాలు లేకపోలేవు. తాండూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ నాయకులకు పదవులను కట్టబెట్టే ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. అందులో భాగంగానే తాండూరులో నామినేట్ పదవులు ఎవరెవరికి ఇస్తే బాగుంటుందని స్థానిక ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డి ఇదివరకే స్థానిక నాయకులతో చర్చించినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులుగా కొనసాగుతున్న చెన్నారం గ్రామానికి చెందిన భీమ్ శెట్టి అనిల్ కుమార్‌కు తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కట్ట పెట్టేందుకే ఓ దఫా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. కానీ తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను కౌన్సిలర్ నీరజ బాల్రెడ్డికి అప్పగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అనిల్ కుమార్ కు నగరేశం టెంపుల్ చైర్మన్ పదవి అప్పగించేందుకు చర్చలు జరిగినట్లు సమాచారం. కానీ అనిల్ కుమార్ దానికి ఒప్పుకోలేదని తెలిసింది. తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం మున్సిపల్ కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి పదవి కోసం తనదైన చర్యలు ప్రణాళికలు పైరవీలు ముమ్మరం చేశారు. నామినేట్ పదవి కోసం నీరజ బాల్‌రెడ్డి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏడాది మాత్రమే ఉండేది ప్రస్తుతం 2 ఏండ్లు నిర్ణయించింది .అదేవిధంగా ఏడాది పొడిగిం చేందుకు అవకాశం ఉంటుంది. రానున్న కొత్త మార్కెట్ కమిటీ పాలకవర్గాలు 3 ఏండ్లు కొనసాగనున్నాయి. అధిష్టానం కొత్తగా పాలకవర్గా న్ని ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తుంది. ఇదివరకే పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. తాండూరు నియోజకవర్గంలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికీ ఇస్తే బాగుంటుం దన్న ఆలోచనలు అధిష్టానం చర్చలు జరుగుతున్న ట్లు సమాచారం. తాండూరు వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ పదవికి మున్సిపల్ కౌన్సిలర్ నీరజ బాల్రెడ్డి పోటీలో ఉన్నారు. తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రిజర్వేషన్ ఓసి మహిళ కావడంతో నీరజ బాల్రెడ్డి రేసులో ఉన్నారు. తాండూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకు లుచర్చలు జరుపుతున్నట్లు సమా చారం. ఒకటి రెండు రోజుల్లో తాండూరు వేసే మార్కెట్ కమిటీ చైర్మన్ ఎవరికి అనేది ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి కట్టబెట్టనున్నారు అనేది వేచి చూడాలి.

తాండూరు మున్సిపల్‌లో రాజుకున్న అవిశ్వాసం సెగ





- ప్రారంభమైన మంతనాలు
- రసవతరంగా మున్సిపల్ రాజకీయాలు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు మున్సిపల్ లో అవిశ్వాసం సెగ రాజుకుంది. దీంతో మున్సిపల్ రాజకీయాలు. రసవత్తరంగా తాండూరు మున్సిపల్ కౌన్సిల్ రాజకీయాలు కొనసాగుతున్నాయి. మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్ పై అవిశ్వాసం పెట్టేందుకు హైదరాబాదులో సమావేశం అవుతున్నట్లు తెలుస్తుంది. తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్ పై సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. అవిశ్వాసాన్ని పెట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. అవిశ్వాస పత్రాన్ని త్వరలో జిల్లా కలెక్టర్ కు కలెక్టర్ కు అందించనున్నట్లు సమాచారం. తాండూర్ మున్సిపల్ పాలకవర్గం ఏర్పడి నాలుగేళ్ల కాలం పూర్తి కావడంతో మున్సిపల్ చైర్ పర్సన్ పై అవిశ్వాసం పెట్టేందుకు కౌన్సిల్ సభ్యులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఇదివరకే గతంలో అప్పటి జిల్లా కలెక్టర్ నిఖిలకు మొత్తం 23 మంది మునిసిపల్ కౌన్సిలర్ల సంతకాలతో అవిశ్వాస తీర్మానం అందజేశారు. అప్పుడు పెట్టిన అవిశ్వాసంలో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం టీజెఎస్, పార్టీలకు చెందిన 23 మంది కౌన్సిలర్లు అవిశ్వస తీర్మానం పై సంతకాలు చేసి కలెక్టర్ కు అందజేసిన సందర్భాలున్నాయి. తాండూరు నియోజకవర్గ రాజకీయాల్లో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి వర్గం వైపు మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్ ఉండగా మరోవైపు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వర్గం వైపు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దీప నరసింలు ఉన్నారు. తాండూరులో రెండు గ్రూపు ల్లో గ్రూపు విభేదాలు కొనసాగుతున్నారు. తెలంగాణ భవన్ సాక్షిగా మొన్న జరిగిన సమావేశంలో విభేదాలు తారా స్థాయికి చేరాయి. కొత్త మున్సిపల్ చట్టంలో అవిశ్వాసానికి ఉన్న కాలాన్ని నాలుగేళ్లకు పొడిగిస్తూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన రాష్ట్ర గవర్నర్ ఆమోదం తెలపకపోవడంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు అవిశ్వాస తీర్మానంను జిల్లా అధికారులకు అందించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. వేచి చూడాలి తాండూరు మున్సిపల్ అవిశ్వాసం ఎటు మలుపు తిరిగేనో.

మల్లికార్జునస్వామి
దేవస్థానంలో భజన కార్యక్రమం



నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని గుడూరు గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్ర సమేత భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ పిలుపు మేరకు సరస్వతీ భజన మండలి బృందం తుంకిమెట్ల వారి చేత భజన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెలా మాసశివరాత్రి రోజున ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, భజనలు చేస్తారని ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భజన మండలి బృందం భజన కీర్తనలు ఆలపించారు. శ్రీ సరస్వతి భజనమండలి తుంకిమెట్ల బృందం సభ్యులు గుండుగారి శివకుమార్, నాటకోపాధ్యాయుడు, ఎం. వెంకటయ్య,కే. వెంకటయ్య కే.వీరేషం, నాగమణి, గోవర్ధన్ రెడ్డి, రాములు, గోపాల్ ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి



- డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

నవతెలంగాణ-కుల్కచర్ల

యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక యువకుడ కటికె సురేష్ ఏర్పాటు చేసిన చికెన్ సెంటర్‌ను ప్రారంభిం చారు. కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ కాంగ్రెస్ బ్లాక్ టూ అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, ఎంపీటీసీ సిహెచ్ ఆనందం, కాంగ్రెస్ జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శివ రాం నాయక్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య కర్రె. వినోద్ కుమార్, గాదె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ- శంకరపల్లి

శంకర్పల్లి మండలంలోని టీఎస్ జెన్కో ల్యాండ్‌లో గుర్తుతెలియని పురుషుని ఉద యం లభ్యమైన ఘటన బుధవారం జరిగిం ది. శంకర్పల్లి సిఐ వినాయక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బీడీఎల్ ఎక్స్ రోడ్ దగ్గరలో గల టీఎస్ జెన్కో నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సురేష్ కు ఉదయం జన్కోల్యాండ్ నందు ఫుట్ పెట్రోలింగ్ చేస్తుండగా ఒక గుర్తుతెలియని పురుషుని శవం కనిపిం చిందని తెలిపారు. వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం అందించగా వా రు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలి పారు. మృతుడు చూడడానికి సుమారు 40-45ఏండ్లు ఉండి ఒంటి పైన ఎలాంటి బట్టలూ లేకుండా ఉండి మతి స్థిమితం లేని వ్యక్తిగా కనబడుతున్నట్లు తెలిపారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తు పట్టిన వారు ఉంటే వెంటనే శంకర్పల్లి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపినారు.